వైఎస్ఆర్ కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక వార్త
గురువారం 25 జూన్ 2026

# జమ్మలమడుగు ఎస్సైగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త: జమ్మలమడుగు టౌన్ ఎస్సైగా బుధవారం మాడిశెట్టి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జమ్మలమడుగు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కృషి చేస్తానని శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.

విద్యాహక్కు చట్ట సవరణకు కృషి చేయాలి
ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డికి ప్యాప్టో కడప జిల్లా శాఖ వినతి
వార్త.. 4లో

# ప్రజా, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ఆర్డీవో శ్రీనివాస్



రామాపురం జూన్ 24 ప్రభాతవార్త: ప్రజల సమస్యలు రైతుల భూ సమస్యలను వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన అధికారులపై మండిపడ్డారు. రామపురం మండలంలో ప్రజా సమస్యల భూ సమస్యలు విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని తన దృష్టికి వచ్చాయని ఈ విషయంపై అధికారులపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన రామాపురం రెవెన్యూ కార్యాలయానికి ఉదయం11 గంటలకు వచ్చినా అధికారులు మాత్రం ఎవరూ కార్యాలయానికి హాజరు కాకపోవడంతో సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాపురం మండలంలో భూసమస్యలుఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో మండల అధికారులు గ్రామస్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయడంతో ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు భూ సమస్యలు ..మిగతా 2వ పేజీలో

# స్కూల్ ఫీజులపై నియంత్రణ అమలయ్యేనా?




**కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల భారం**
**మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ స్కూళ్లు**
**మంత్రి ఆదేశాలు బుట్టదాఖలేనా?**
**కడప జిల్లాలో ఫీజుల ప్రదర్శనపై ప్రశ్నార్థకం**

ఎడ్యుకేషన్ జూన్ 24 ప్రభాతవార్త : విద్య ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అయినా, ప్రస్తుతం అది సామాన్యులు మరియు మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న భారీ ఫీజులు తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఒకటో తరగతిలో అడ్మిషన్ కోసం రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు, ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు రూ.70 వేల నుంచి లక్ష రూపాయలకు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇందుకు తోడు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫాంలు, షూస్, స్కూల్ బ్యాగులు వంటి వస్తువులను కూడా విద్యాసంస్థలే విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫీజులతో పాటు ఇతర వసూళ్లు స్కూల్ ఫీజులు మాత్రమే కాకుండా కంప్యూటర్ ఫీజు, యాక్టివిటీ ఫీజు, బిల్డింగ్ ఫండ్, వార్షికోత్సవ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు తదితర పేర్లతో అదనపు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ కుటుంబాల ఖర్చులు లక్షల్లోకి చేరుతున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు.ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు ప్రైవేట్ స్కూల్‌లో చదువుతున్నట్లయితే వార్షికంగా రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చు అవుతోందని వారు వాపోతున్నారు.

**మంత్రి ఆదేశాలు ఎక్క?**

ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై పారదర్శకత తీసుకురావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రైవేట్ పాఠశాల తమ ఫీజుల వివరాలను స్కూల్ వెలుపల బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, అలాగే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా బహిర్గతం చేయాలని సూచిం చారు.అయితే కడప జిల్లాలో ఈ ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తు తున్నాయి. జిల్లాలోని అనేక ప్రైవేట్ స్కూళ్ల వద్ద ఫీజుల వివరాలు ప్రదర్శించలేదని పేరెంట్స్ చెబుతున్నారు.

**..నామమాత్రపు తనిఖీలేనా?**

విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నామని చెబుతున్నప్పటికీ, అవి కేవలం నామమాత్రంగానే జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీజుల వివరాలు వెల్లడించని పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో స్పష్టత లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే సరిపోదు. వాటిని కచ్చితంగా అమలు చేయాలి. లేకపోతే ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూనే ఉంటాయి అని పలువురు పేరెంట్స్ అభిప్రాయపడుతున్నారు.

**పుస్తకాల విక్రయాల్లో అక్రమాలపై ఆరోపణలు**

కొన్ని విద్యాసంస్థలు నిర్దిష్ట దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. బిల్లులు లేకుండా విక్రయాలు జరుగుతున్నాయని, దీనివల్ల జీఎస్టీ నిబంధనలు కూడా ఉల్లంఘనకు గురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.విద్యాసంస్థలతో అనుబంధంగా ఉన్న బుక్ స్టోర్లు, యూనిఫాం సెంటర్ల ద్వారా భారీగా లాభాలు ఆర్జిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**..చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రకటించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల వసూళ్లపై ప్రత్యేక విచారణ జరపాలని తల్లిదండ్రుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలో ఫీజుల నిర్మాణాన్ని పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న సం స్థలపై జరిమానాలు విధించాలని కోరుతున్నారు.ప్రభుత్వం పారదర్శకత కోసం ఆదేశాలు జారీ చేసినా, అవి క్షేత్రస్థాయిలో అమలు కాకపోతే ప్రయోజనం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్య పేరుతో జరుగుతున్న అధిక ఫీజుల వసూళ్లకు అడ్డుకట్ట పడుతుందా? లేక ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా తల్లిదండ్రులపై భారం కొనసాగుతుందా? అనే ప్రశ్నలకు ప్రభుత్వం, విద్యాశాఖ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మదనపల్లె అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

## వైకాపా నాయకులకు ఎమ్మెల్యే సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త : వైకాపాకు మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ వైకాపా నాయకులకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సవాల్ విసిరారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు మదనపల్లె అభివృద్ధి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వైకాపా నాయకులు మదనపల్లెకు జిల్లాను రానీవ్వకుండా మంత్రి పదవులు దక్కించుకున్నారన్నారు. ఎంపికి ఏడాదికి కేంద్రం రూ.5కోట్లు నిధులు మంజూరు చేస్తే ఒక్క రుపాయి కూడా ఇప్పటి వరకు మదనపల్లె నియోజకవర్గానికి ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. మదనపల్లె అభివృద్ధి గురించి ఎంపి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. డిఎస్‌సిలో మెరిట్ ప్రకారమే ఉత్తీర్ణత అయిన వారికి ఉద్యోగాలు రావడం జరిగిందన్నారు. డిఎస్‌సిలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోలేదని వైకాపా కావాలనే రాద్ధాంతం చేస్తోందన్నారు. వైకాపా హాయాంలో ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. పట్టణంలో టౌన్‌బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకనే అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. టౌన్‌బ్యాంకుపై ఏ విచారణకు అయినా తాము సిద్దంగా ఉన్నామన్నారు. పట్టణంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేయడం జరిగిందన్నారు. సిటిఎం రోడ్డు గురించి తెలియకనే ఇన్‌చార్జ్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పందంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాయాంలోనే జరిగిందన్నారు. గత ఐదేళ్ళ వైకాపా పాలనలో ఎలాంటి అభివృద్ధి చోటు చేసుకోలేదని ప్రస్తుతం టిడిపి హాయాంలోనే గ్రామాలు, పట్టణం అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అభివృద్ధిపైన చర్చిందేందుకు ఎక్కడికైనా సిద్దమే అన్నారు. విమర్శలు చేసేటప్పుడు తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. కూటమి రెండేళ్ళ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్, పరిశీలకులు వెంకటేష్, తులసీరామక్రిష్ణ, టిడిపి నాయకులు శశి, ఇక్బాల్, బాలుస్వామి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# డీఎస్సీ-2003 ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చారిత్రాత్మక నిర్ణయం : శ్రీనివాసరాజు



రాయచోటి జూన్ 24 ప్రభాతవార్త డీఎస్సీ-2003 ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చారిత్రాత్మక నిర్ణయం అని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ: ప్రభుత్వం పాత పెన్షన్ వర్తింపు చేస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు.2003 డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా నియమితులైన 10,715 మంది ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (వీశిళీ) వర్తింపజేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బుధవారం రాయచోటి సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం వేలాది ఉద్యోగుల కుటుంబాలకు భవిష్యత్ భరోసాను కల్పిస్తుందని అన్నారు. అంతేకాక ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలలో పనిచేస్తున్న దాదాపు 15 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూడా హర్షణీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలను మరింత కాలం ప్రజలకు అందించే అవకాశం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు నల్లమల రామాంజులు, రాయచోటి మండల అధ్యక్షుడు నాగరాజు, సంఘ బాధ్యులు మడితాటి నరసింహారెడ్డి, తిరుపతి శ్రీనివాస్, మహమ్మద్ ఇలియాస్, వైసీ రెడ్డప్ప రెడ్డి, కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పసికందును ఆదుకోండి




ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 24 ప్రభాతవార్త ప్రొద్దుటూరులో 13 నెలల పసికందుకు ఒక అరుదైన, భయంకంమైన వ్యాధి వెంటాడుతోంది. ఆ పసి ప్రాణాన్ని కాపాడుకోవడానికి.. అక్షరాలా 16 కోట్ల రూపాయలు కావాలి. అంత భారీ మొత్తాన్ని నంపాదించలేక.. కన్నబిడ్డను కాపాడుకోలేక ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వర్షిత్ అనే సంవత్సరం వయసున్న బాలుడికి అరుదైన ఎస్ఎంఎ టైప్ 2 వ్యాధి సోకిందని ఈ వ్యాధి నివారణ చికిత్స కోసం దా దాపు 16 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని బాలుడు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశా రు. బాలుడి వైద్య ఖర్చులకోసం ప్రొద్దుటూరులోని కొంతమంది సోషల్ మీడియా ప్రతినిధులు వారికి మద్దతుగా నిలబడి పట్టణంలోని దుకాణాల వద్దకు వెళ్లి ఫండింగ్ చేసే కార్యక్రమం చేప ట్టారు. ప్రొద్దుటూరు ప్రజలందరూ వీలైనంతవరకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసి తమ బాలుడి యొక్క పరిస్థితిని తెలియజేశామని.. ప్రభుత్వం కూడా తమను ఆదుకోవాలని బాలుడి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.

# వైకాపా హయాంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యం

## టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు



ఎర్ర పాపి రాజు గారి పల్లెలో రామాలయంకి భూమి పూజలో జగన్మోహన్ రాజు

రాజంపేట, జూన్ 24, ప్రభాతవార్త : గత వైకాపా ప్రభుత్వం హయాంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమని రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం వీరబల్లి మండలం ఎర్రపాపిరాజు గారి పల్లెలో రామాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐక్యతతో కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఎన్నికల హామీలతో పాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు చమర్తి దిశానిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేయాలని కోరారు. గ్రామంలో అందరూ ఏకతాటిపై నిలిచి సీతారాముల ఆలయానికి భూమి పూజ నిర్వహించడం గ్రామానికి ఎంతో శుభ పరిణామం అన్నారు. రామాలయం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు ,మాజీ సర్పంచ్ నాగార్జున ఆచారి ,రెడ్డప్ప నాయుడు, నరేంద్ర, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం



**ప్రజల ఆశీస్సులతో మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే**
**మౌలిక వసతుల అభివృద్ధికి రూ.2.30 కోట్లకు పైగా నిధులు**
**మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**

పులివెందుల, జూన్ 24 ప్రభాత వార్త : ప్రజల ఆశీస్సులతో మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రాగానే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం అని కార్యకర్తల సంక్షేమమే తన తొలి ప్రాధాన్యత అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు వైఎస్ జగన్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బుధవారం భాకరాపురం నుంచి బయలుదేరిన ఆయన వేముల మండలం భూమయ్యగారిపల్లి గట్టు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ నరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మండల నాయకులు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికారు. వైఎస్ అవినాష్ రెడ్డితో కలిసి ఆలయ కలశాన్ని ఎత్తుకొని ఆలయ ప్రవేశం చేసిన వైఎస్ జగన్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పులివెందుల పట్టణంలోని యర్రగుడిపాలెం లో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భం గా వైఎస్ జగన్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలే తమ లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సంక్షేమానికి భవిష్యత్తులో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.పులివెందుల ప్రగతికి కొనసాగుతున్న అడుగులు అధికారంలో ఉన్నా లేకున్నా పులివెందుల అభివృద్ధి కోసం పాటుపడ తాని అన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఎంపీ నిధులతో భాకరాపురం, యర్రగుడిపల్లి, వైఎస్సార్ కాలనీ ప్రాంతాల్లో రూ.150 లక్షలతో సీసీ రోడ్ల పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. భాకరాపురంలో రూ.50 లక్షలు, వైఎస్సార్ కాలనీలో రూ.50 లక్షలు, యర్రగుడిపల్లిలో రూ.50 లక్షల వ్యయంతో పూర్తి చేసిన పనులను ప్రా రంభించారు. అనంతరం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి పూర్తి అయిన పనులే కాకుండా మరో రూ.110 లక్షల విలువైన అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. చిన్న రంగాపురం, పెద్ద రంగాపురం ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.పారిశుద్ధ్య నిర్వహణ కోసం రూ.18 లక్షలతో ట్రాక్టర్ కొనుగోలు, యూజీడీ, రోడ్ల మరమ్మతుల కోసం రూ.70 లక్షల ప్రతిపాదనలు ఆమోదం పొందినట్లు తెలిపారు.కార్యకర్తలకు అండగా ఉంటూనే పులివెందుల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు.



**జననేత కోసం జనం నీరాజనం**

వేముల మండలం భూమయ్య గారి పల్లె లో ఆలయ ప్రారంభోత్సవ పాల్గొని పులివెందులకు బయలుదేరిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దారి వెంట ఎక్కడ చూసినా ప్రజలు అభిమానులు చిన్నారులు మహిళల సైతం నిలబడి ఆయన కరచాలనం కోసం సమస్యలు వినిపించడం కోసం బారులు తీరారు. భూమయ్య గారి పల్లె నుంచి పులివెందులకు చేరుకోవడానికి దాదాపు నాలుగు ..మిగతా 2వ పేజీలో

# సీసీఐల నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల మేరకు చేపట్టాలి..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, జూన్ 24 : ప్రభాతవార్త : బాలల సంరక్షణ, రక్షణకు సంబంధించిన సంస్థలు తప్పనిసరిగా చట్టబద్ధంగా నమోదు చేసుకుని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జువెనైల్ జస్టిస్ (బాలల సంరక్షణ మరియు రక్షణ) చట్టం-2015 కింద బాలల సంరక్షణ సంస్థల (సీసీఐలు) నమోదు కోసం ప్రభుత్వానికి సిఫార్సులు చేయుటకు.. జిల్లా.కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జిల్లా స్థాయి సిఫార్సు కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సంరక్షణ మరియు రక్షణ అవసరమైన బాలలకు సురక్షితమైన ఆశ్రయం, విద్య, ఆరోగ్య సేవలు, సమగ్ర సంరక్షణ అందించడంలో బాలల సంరక్షణ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జువెనైల్ జస్టిస్ చట్టం-2015లోని సెక్షన్-41 ప్రకారం అన్ని బాలల సంరక్షణ సంస్థలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో పనిచేస్తున్న బాలల సంరక్షణ సంస్థల అర్హతలు, మౌలిక సదుపాయాలు, నిర్వహణ ప్రమాణాలు, బాలల భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తున్నామని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంస్థ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.బాలల సంక్షేమం, భద్రత, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సీసీఐల నమోదు ప్రక్రియను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రొబేషన్ అధికారి రవిశంకర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్, కళ్యాణం శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపిన కలప రవి



**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సభ్యుడిగా పీలేరుకు చెందిన కలప రవిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కలప రవి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్ కళ్యాణం శ్రీనివాస్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా కలప రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాజంపేట పార్లమెంటు స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించిన జనసేనాని పవన్ కళ్యాణ్, నాకు ఎప్పుడూ అండగా నిలిచే కళ్యాణం శ్రీనివాస్ పాదాభివందనాలు. పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో నిర్మాణ సారథుల సమాచార సేకరణకు నా వంతు కృషి చేస్తాను. జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి విజయమే లక్ష్యంగా, పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తాను. నాకు ఈ అవకాశం కల్పించిన పెద్దల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. జనసైనికులు, కూటమి నాయకులు, పలువురు కలప రవికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సీఎంను కలిసిన గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్



**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో కలికిరి పట్టణం వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్ భేటీ అయినట్లు ఆయన ప్రకటనలో తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పులివెందులలో పర్యటిస్తుండగా ఆయనతో హనీఫ్ భేటీ కావడంతో గ్రామాలలో పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అదేవిధంగా గతంలో వైకాపా పార్టీకి ఎంతో చురుకుగా పనిచేసిన హనీఫ్ ను మాజీ సీఎం అభినందించినట్లు ఆయన తెలిపారు.

## గుండ్లపల్లిలో వైభవంగా శ్రీరామ విగ్రహ ప్రతిష్ట



**తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త** తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లిలో వెలసిన రామాలయంలో బుధవారం శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులచే స్వామివారికి మంత్రోచ్చారణల మధ్య గోపూజ, వినాయక పూజ, సంప్రోక్షణ, జలాధివాసం, దాన్యాధివాసం, ప్రాణ ప్రతిష్ట, హోమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు, మంగళ హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లపల్లి పంచాయతీలోని వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు పొందారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి చెరువు సంఘం వైస్ ప్రెసిడెంట్ పెద్ద అపల్ల నాయుడు, మల్లికార్జున నాయుడు, రెడ్డప్ప నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కాల నారాయణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే

### కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్



సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :** దేశ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సి.రెడ్డిచైతన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.గుల్షన్‌లు ఎన్నికైన సందర్భంగా రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో మాత్రమే యువజన విభాగం ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే వీరిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి యువతను చైతన్యపరిచి కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఎన్నికైన నాయకులు ప్రకటించారు. ఓటర్‌జాబితా సర్ ప్రక్రియలో ఓటర్లకు అవగాహన కల్పించేలా గ్రామస్థాయిలో పర్యటిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు బండపల్లి ఈశ్వరయ్య, మీనా కుమారి, పాలేటి, నాగరాజు, మహమ్మద్‌అలీ, రఫి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దలదొడ్డిలో వేరుసెనగ విత్తన కాయలు పంపిణీ



**తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః** తంబళ్లపల్లె మండలం ముద్దలదొడ్డి (బాలిరెడ్డిగారిపల్లి) రైతు సేవా కేంద్రంలో రైతులకు టిడిపి పార్లమెంట్ రైతు నాయకుడు వెంకటరెడ్డి వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు అన్నదాత సుఖీభవ అందించామని త్వరలో హంద్రీనీవా తో సాగునీరు, తాగునీటికి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి స్వచ్ఛనీరు అందించి ప్రజల మన్ననలు పొందుతామన్నారు. ఏ ఈ ఓ మాట్లాడుతూ రైతులకే సిక్స్ విత్తన కాయలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా సస్యరక్షణ పాటించాలని సూచించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో టిడిపి, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో కొలువు తీరిన గంధపు పీర్లు



**రామసముద్రం జూన్ 24 ప్రభాతవార్త** మొహరం పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని దిగువ పేట, ఎగవపేట, ఆర్. నడింపల్లె గ్రామాల్లో మొహరం వేడుకలకు ముస్తాబుచేశారు, మొహరం ప్రారంభం నుంచి మండలం కేంద్రం, ఆర్. నడింపల్లె గ్రామంలో సందడి నెలకొన్నది, గురువారం ఏడుణాల్లు కుండలు, శనివారం 9 నాళ్ళు కుండలు స్వామివారికి సమర్పించడం జరుగుతుందని, ఆదివారం వేకువ జామున అగ్నిగుండం ప్రవేశం ఆదివారం మధ్యాహ్నం హస్సేన్, హుస్సేన్ లు గంధపు పీర్లు గ్రామఊరేగింపు నిర్వహించి దిగువ పేట హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో మైదానం లో మిలాకత్ నిర్వహించడం, వివిధ అధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్యనిర్వాహుకులు తెలిపారు.

## కొటాలలో జనజీవన్ ట్యాంకు పనులకు శ్రీకారం

**తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః** తంబళ్లపల్లె మండలం కొటాల లో జల జీవన్ మిషన్ పథకంలో మంజూరైన 30 వేల లీటర్ల సామర్థం గల ఓవర్హెడ్ ట్యాంకు నిర్మాణానికి పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికి స్వచ్ఛ తాగునీరు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్, టిడిపి మైనార్టీ నాయకుడు అల్లావుద్దీన్, చలపతి నాయుడు, టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

### కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి కళ్లకు కట్టినట్లు ఫ్లెక్సీల ప్రదర్శ!.. రాష్ట్ర జంగమ కార్పొరేషన్ ఛైర్మన్ వాసునూరి చంద్రశేఖర్




రెండేళ్ల అభివృద్ధి



వాసునూరి చంద్రశేఖర్

**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త** గ్రామాల అభివృద్ధి చేయమని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రగతి సాధించాలనే పట్టుదలతో పలు గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర జంగమ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రశేఖర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పల్లెలు అభివృద్ధి బాట పట్టాయి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

**గ్రామంలో జరిగిన ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలు:**

సిమెంట్ రహదారులు దాదాపు రూ. 50 లక్షల వ్యయంతో గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి. డ్రైనేజీ వ్యవస్థ: రూ. 20 లక్షల అంచనా వ్యయంతో మురుగునీటి కాలువల (డ్రైనేజ్) నిర్మాణం. పశు వైద్యశాల: పశువుల ఆరోగ్యం కొరకు ప్రత్యేకంగా ఖిసబ్ సెంటర్‌ఖి ఏర్పాటు. విద్యుత్ సమస్యల పరిష్కారం: ఊరిలో లోవోల్టేజ్ సమస్య తలెత్తకుండా కొత్తగా రెండు భారీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు. తాగునీటి సౌకర్యం: ప్రతి వీధిలోనూ బోర్లు, పైప్‌లైన్లు వేసి తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా దూరం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి : బాధితులకు దాదాపు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందజేత. స్మశాన వాటిక అభివృద్ధి: రూ. 10 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి. మినీ గోకులం: రైతుల కోసం 16 ఖిమినీ గోకులం షెడ్లుఖి మంజూరు. ఆధ్యాత్మికత: గ్రామంలోని మూడు ప్రముఖ దేవాలయాలకు ధూపదీప నైవేద్యం పథకం వర్తింపు.

**త్వరలో జరగబోయే రాబోయే ప్రాజెక్టులు:**

అర్హులైన పేదలందరికీ త్వరలోనే ఇళ్ల బకాయిల నిధులు మంజూరు చేయబడతాయి. సొరకాయలపేట రూట్ నుండి కొటాల గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. జంగమ సంక్షేమ భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే స్థల పరిశీలన కూడా పూర్తి చేయడం జరిగింది.

# యువజన కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు విడుదల

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఇమ్రాన్ .. అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా వల్లేటి వర్షిని ఎన్నిక



సయ్యద్ ఇమ్రాన్ ఖాన్



వల్లేటి వర్షిని

**పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త:** భారతీయ యువజన కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి సంస్థాగత ఎన్నికల ఫలితాలను ఎన్నికల అథారిటీ జూన్ 23న అధికారికంగా విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన సయ్యద్ ఇమ్రాన్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వల్లేటి వర్షిని అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల ప్రక్రియ జనవరి 7న ప్రారంభమై జనవరి 29 వరకు కొనసాగింది. అనంతరం సభ్యత్వ నమోదు, సభ్యత్వ ధృవీకరణ, సభ్యత్వ రుసుము చెల్లింపు ప్రక్రియలు ఏప్రిల్ 20 నుండి మే 11 వరకు నిర్వహించారు. ఆ తర్వాత జూన్ 12 నుండి జూన్ 15 వరకు సభ్యత్వం పొందిన వారి వివరాలు, అర్హతలు మరియు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం జూన్ 23 సాయంత్రం 5 గంటలకు ఎన్నికల అథారిటీ అధికారికంగా ఫలితాలను ప్రకటిం చింది. ఈ సందర్భంగా నూతన నంగా ఎన్నికైన సయ్యద్ ఇ మ్రాన్, వల్లేటి వర్షిని మాట్లా డుతూ తమపై విశ్వాసం ఉంచి గెలిపించిన యువజన కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువజన కాంగ్రెస్ సంస్థను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మ రింత బలోపేతం చేయ డంతో పాటు యువత సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. వారి ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. యువజన కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయడంలో వారు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

## ఆర్ఎస్‌కేలకు చేరుకొంటున్న విత్తన శెనక్కాయలు



**చౌడేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త** విత్తన శెనక్కాయలు మండలంలోని రైతు సేవా కేంద్రాలకు చేరుకొంటున్నాయి. మండలంలోని 19 పంచాయతీలుండగా 1100క్వింటాళ్ళు విత్తన శెనక్కాయలు మంజూరయ్యాయని వ్యవసాయాధికారి మోహన్‌కుమార్ తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 200క్వింటాళ్ళు పంపిణీ అయ్యాయన్నారు. త్వరలో రైతులందరికీ పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు.

## ఎంఈవోగా బాబునాయక్



**పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త:** పీలేరు మండల విద్యాశాఖాధికారిగా బి. బాబునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈవోగా, మదనపల్లె డీవైఈవోగా పని చేస్తున్న లోకేశ్వర్‌రెడ్డి పదవీ విరమణ చెందారు. ఆయన స్థానంలో మదనపల్లె ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతిపై పీలేరు ఎంఈవో1గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన తహసీల్దారు



**కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:** కలికిరి మండలంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోనూ, పంచాయతీల్లో జరుగుతున్న ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని కలికిరి మండలం తహసీల్దార్ సయిద్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలికిరి మేజర్ పంచాయతీ 88 బూతు, 186 బూతులలో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు నిర్వహిస్తున్న ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగాసర్ కార్యక్రమంలో బీఎల్‌ఓలు ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకునేలా మ్యాపింగ్ చేయాలన్నారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు ఇంటింటికి వెళ్లాలన్నారు. ఎక్కడ కానీ సర్ కార్యక్రమంపై అవకతవకలు జరగకూడదన్నారు. పంచాయతీలలో జరుగుతున్న ఓటరు మ్యాపింగ్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు తహసీల్దార్ పరిశీలిస్తూ కార్యక్రమంపై ఆరా తీస్తున్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఓటరు నమోదు కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓలు ప్రసాద్‌రెడ్డి, ప్రియాంక, సుధారాణి, కలికిరి మేజర్ పంచాయతీ బూతు లెవల్ కన్వీనర్ ఎ.బావాజీ, పలువురు నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు

# న్యాయం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

గంటల సమయం పట్టింది. అందరినీ దారి వెంట ఓపికతో కలిసి వారి సమస్యలు విని పరిష్కారాన్ని కృషి చేస్తానంటూ వారికి అభయమేస్తూ ముందుకు సాగారు. యర్రగుడిపాలెం నందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కాలనీవాసులు మహిళలు పూలు చల్లుతూ ఘనస్వాగతం పలికారు. యువత సీఎం జగన్ సీఎం జగన్ అంటూ నినాదాలతో మార్మోగించారు. కాలనీ అంతా జన సంద్రోహంతో నిండిపోయింది. అనంతరం స్థానిక భాకరాపురంలోని క్యాంపు కార్యాలయానికి చేరుకొని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం నుంచి కార్యక్రమాలతో అలసినా కూడా ఓపికతో తనకు సమస్యలను విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలను కార్యకర్తలను కలిసి వారికి నేనున్నానంటూ అభయమి చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ నాయకులు నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .



## కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో క్యాంటీన్ నిర్వహణకు టెంటర్లు

**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టర్ కార్యాలయంలో క్యాంటిన్ నిర్వహణకు ఆసక్తిగల వ్యక్తులు, సంస్థల నుంచి టెండర్లకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సందర్శకులు, ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించే ఉద్దేశంతో క్యాంటిన్ నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. టెండర్ నిబంధనల ప్రకారం క్యాంటిన్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టెండర్ పొందిన వారే స్వంత వ్యయంతో చేపట్టాల్సి ఉంటుంది. నాణ్యమైన ఆహారపదార్థలు, పరిశుభ్రత, సేవా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 29వ తేది సాయంత్రంలోగా దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం మదనపల్లెలో సమర్పించాల్సిందిగా తెలిపారు. టెండర్లు పరిశీలన ఈనెల 30న జరుగుతుందన్నారు. టెండర్లను తిరస్కరించే పూర్తి హక్కు జిల్లాపరిపాలనకు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## మర్రికుంటపల్లెలో ముమ్మరంగా ఓటరు నమోదు



**కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:** పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మర్రికుంటపల్లె పంచాయతీలో మాజీ సర్పంచ్ ఎ.రెడ్డి రామ్ ఆధ్వర్యంలో ఓటరు మ్యాపింగ్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. బుధవారం పంచాయతీలోని పాత హరిజనవాడ, గజ్జల వాండ్లపల్లె గ్రామాల్లో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు గ్రామాల్లో పర్యటిస్తూ సర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించేలా మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బూతు కన్వీనర్ జావీద్, మాజీ సర్పంచ్ మోదీన్‌ఖాన్, నాయకులు కరీంసాబ్, బీఎల్‌ఓ గుణశేఖర్, సుజాత, బీఎల్‌ఏలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కొటాల సల్లాపురమ్మ అమ్మవారి జాతర



**కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:** మండలంలోని పత్తేగడ పంచాయతీ కొటాల గ్రామంలో మంగళవారం అట్టహాసంగా శ్రీ సల్లాపురం అమ్మవారి జాతర ప్రారంభమైంది. బుధవారం సిద్దపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పురవీధుల్లో అమ్మవారిని ఊరేగిస్తూ ఆలయానికి తీసుకొచ్చారు. వివాహం కాని చిన్నారులు వేపాకులు పట్టుకుని సిద్దపూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో అమ్మవారిని పుష్ప పల్లకిలో ఊరేగిస్తూ ఆలయానికి తీసుకొచ్చారు. ఈ సిద్ధపూజ కార్యక్రమంలో రాష్ట్ర జంగం సంక్షేమం మరియు అభివృద్ధి కమిటీ కార్పొరేషన్ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ ఆయన సోదరుడు వాసనూరి శివశంకర్, ఆలయ ధర్మకర్త వాసనూరి చల్లయ్య, ఆలయ కమిటీ మెంబర్ హేమాంబర్, ముని చల్లయ్య, ఛైర్మన్ తనయుడు వాసనూరి నిఖిల్, తదితరులు పాల్గొన్నారు. సిద్దపూజ కార్యక్రమంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటరమణ, కానిస్టేబుల్ రాజు, హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, హోం గార్డు ప్రతాప్‌రెడ్డి, రామాంజులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే వేరుశనగ విత్తన పంపిణీ

**రామ సముద్రం జూన్ 24 ప్రభాతవార్త** మండలం నందు గౌరవనీయులైన ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీద కుదురు చీమనపల్లి గ్రామం నందు ఇతన పంపిణీ ప్రారంభించడం జరిగింది. మండలానికి 3533 బ్యాగులు విత్తనం కేటాయించడం జరిగింది. కేటాయించిన విత్తనంలో 1116 బ్యాగులు ప్రభుత్వం ఇప్పటివరకు సరఫరా చేయడం జరిగింది. సరఫరా అయిన విత్తనాన్ని సజావుగా పంపిణీ చేయడం జరిగింది. దీంతోపాటు 50 రాయితీపై జనుము, జీలుగా, పిల్లి పెసర విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు సోదరులకు గౌరవ ఎమ్మెల్యే గారు సూచించడం జరిగింది. ఈ ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులైన గుండ్లపల్లి శివారెడ్డి గారు, లోకేష్ రెడ్డి, శేఖర్ అన్న (మంత్రి) , మహేశ్వర్ రెడ్డి, రూపేష్ రెడ్డి, కృష్ణంరాజు, రాజా స్వామి, సీతారామయ్య స్వామి, చలపతి నాయుడు, కొమ్ము శ్రీనివాసులు, వెంకటరమణ, తిప్పన్న, నాగరాజు, మండల వ్యవసాయ అధికారి జాఫర్ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రమీల, రైతు సోదరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి సవాల్

### వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి వడ్డీ హరి



**పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:** మొన్న కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలతో దూషించటం జరిగింది. ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిని దూషించడం ఎంతవరకు సమం జసం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ఎస్ఎల్ కార్యదర్శి వడ్డే హరి పంతం నానాజీని ప్రశ్నించారు. నీ స్థాయి ఏమిటి నువ్వు మాట్లాడే మాటలు ఏమిటి? నీవు జగన్మోహన్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి కాదని నీకు ఆ స్థాయి లేదని తెలియజేస్తున్నాము. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారిని కాకినాడకు వచ్చి అసెంబ్లీకి పోటీ చేయమని చెబుతున్నావు నేను చెబుతున్నాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నీకు దమ్ము ధైర్యం ఉంటే మా పీలేరు నియోజకవర్గంలో పోటీ చేసి మా నాయకుడు చింతల రామచంద్రారెడ్డి పైన విజ యం సాధిస్తే నువ్వు మొనగాడివే లేకపోతే నీవు దేనికి పనికి రావని తెలుస్తుంది. మీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల మనసును పక్కదారి పట్టించి పాలన కొనసాగిస్తున్నారే తప్ప ఇచ్చిన హామీలు నెరవేర్చలేని అసమర్ధ పాలనని తెలియజేస్తున్నాము మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో నవరత్నాలు ప్రతి సంవత్సరము విజయవంతముగా కొనసాగించినాడే తప్ప ఏ ఒక్క సంవత్సరం కూడా ఇచ్చిన పథకాలు అమలు చేయకుండా ఉండలేదు కానీ ఇప్పుడు మీ కూటమి ప్రభుత్వములో ఇచ్చిన పథకాలు గాలికి వదిలేసి బడుగు బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తూ రాష్ట్రాన్ని పాలిస్తూ రాష్ట్ర ప్రజలను అష్ట కష్టాలతో పాతాళములోకి తోసేసినారు ఇది మీ పాలన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవనం కొనసాగించినారు ఇది తెలుసుకొని మాట్లాడవలసిందిగా హెచ్చరిస్తున్నాము.

## కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఏఐటియుసి నాయకులు కలెక్టరేట్ వద్ద దర్నా



**మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మంత్రివర్గ సమావేశంలో ఎందుకు ప్రాధాన్యత కల్పించలేదన్నారు. కూటమి ప్రభుత్వం అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అమలు చేలేదని ఆయన విమర్శించారు. మంత్రివర్గ సమావేశంలో కార్మికుల సమస్యలు చర్చకు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల దరలు, విద్య, వైద్యం, ఇళ్ళ అద్దెల భారంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనీసవేతనం కార్మికులకు రూ.35వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీ వేజెస్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని తెలిపారు. మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌నాయకుడు మస్తాన్, జిల్లా కార్యదర్శి దేవా, సురేష్‌కుమార్, ముభారక్, తిరుమల, గజపతి, ఇంద్రాణి, రాధా లోకేష్ భాస్కర్, మాదవి, తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



తాసిల్దార్ భవానికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**గాలివీడు. జూన్ 24. ప్రభాత వార్త.** గోరం చెరువు పంచాయతీ బండి వాండ్లపల్లికి సమీపంలో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారని ఇలాంటి వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన బండి ఆదిరెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక తాసిల్దారుకు వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి వాండ్ల పల్లెకు సమీపంలో ప్రభుత్వ భూమి కలదని అందులో గత కొన్ని సంవత్సరాలగా పశువులను మేపుకుంటూ ఉండేవాళ్ళమని తెలిపారు. అంతేకాకుండా ఇతరుల భూములకు వెళ్లడానికి దారులు కూడా లేకుండా ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని పేర్కొన్నారు. భూ ఆక్రమణదారులు జెసిబి లతో మరియు హిటాచిలతో చదును చేస్తున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని తాసిల్దార్‌కు విన్నవించారు.

# వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజలు వివిధ రకాల సర్టిఫికెట్ల సంబంధించి నెలలు తరబడి కార్యాలయం చుట్టూ తిరిగినా పనులు జరగలేదని రైతులు గ్రామ ప్రజలు ఆర్డిఓ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ వెంటనే ప్రజా సమస్యలు రైతు సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ వెంకటేశ్వర్లు వీఆర్వోలకు ఆయన సూచించారు. సర్ కార్యక్రమం రామాపురం మండలంలో 70/ శాతం వరకు జరిగిందని త్వరలో మిగిలింది పూర్తి చేయాలన్నారు. భూముల రీసర్వేలో రైతులకు సంబంధించిన పెండింగ్ భూముల సమస్యలు ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు.నల్లగుట్టపల్లి గోపగుడిపల్లి గ్రామాల్లో గతంలో భూ రీ సర్వేలో ఉన్న పెండింగ్ భూములు త్వరగా సరిచేసి రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేశులు.డిప్యూటీ తాసిల్దార్ కృపావతి. మండల సర్వే యర్ వాసుదేవరెడ్డి ఆర్ ఐ సమద్ ఖాన్. వీఆర్వోలు గ్రామ సర్వే యర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## హోంగార్డు చొరవతో తండ్రి వద్దకు చేరిన విద్యార్థి



**కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:** మండలంలోని కొత్త గజ్జలవాండ్లపల్లెకు చెందిన విద్యార్థి యునేష్ తన తల్లి భాను మందలించిందని బుధవారం ఇంటి నుంచి వచ్చేశాడు. విద్యార్థి మేడికుర్తి సమీపంలో ఒంటరిగా కూర్చుని ఏడుస్తూ ఉన్నాడు. ఈ విషయాన్ని విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న హోంగార్డు రామాంజులు గమనించాడు. వెంటనే విద్యార్థి వద్దకు వెళ్లి పలకరించాడు. తాను గజ్జలవాండ్లపల్లెకు చెందిన ఖలీం కుమారుడని తన తల్లి మందలించడంతో మనస్తాపంతో ఇంటిని వచ్చానని తెలిపాడు. దీంతో హోంగార్డు సమాచారాన్ని తన తండ్రికి చేరవేశాడు. విద్యార్థి యునేష్‌ను తన తండ్రికి అప్పగించాడు. దీంతో గ్రామస్థులు పలువురు పెద్దలు సైతం హోంగార్డు రామాంజులును అభినందించారు. విధి నిర్వహణలో రామాంజులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆపదలోని వారిని ఆదుకోవడం వంటివి చేస్తున్నాడు. బుధవారం బాలుడిని తన తండ్రికి అప్పగించడంతో పలువురు హోంగార్డును అభినందించారు.

## స్కూటర్‌ను ఢీకొన్న బొలేరో : ముగ్గురికి గాయాలు

**చౌడేపల్లి, జూన్ 24 ప్రభాతవార్త** స్కూటర్‌ను బొలేరో ఢీకొనగా ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసు కొంది. చౌడేపల్లి–బోయకొండ ప్రధాన రహదారిలో బోయకొండ నుంచి కూలీ పనులు ముగించుకొని చౌడేపల్లి వైపు వస్తున్న టూవీలర్‌ను మేకలవారిపల్లి సమీపంలో పొలాల వైపు నుంచి రోడ్డుపైకి వస్తున్న బొలేరో వాహన ఢీకొన్నది. ఈ ప్రమాదంలో పెద్ద పంజాని మండలం గంకొండకు చెందిన వ్యవసాయ కూలీలు రవి(32), సుబ్రమణ్యం(50), గురునాథ్ (35)లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### సర్టిఫికెట్లు పోయినవి

ఆవుల వంశి తండ్రి: ఆవుల ఆంజనేయులు D/no- 17/45 నెహ్రూనగర్, మద్దిరేవుల, లక్కిరెడ్డిపల్లి, అన్నమయ్య జిల్లా. 516257 పదవ తరగతి ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు పోయినవి దొరికినచో పైన అడ్రస్ గాని ఫోన్ నెంబర్9666452516 6304642887కు గాని తెలుపగలరు.

## మొహర్రం వేడుకలు ప్రారంభం



ముద్దనూరు, జూన్ 24: (ప్రభాతవార్త)
స్థానిక పట్టణంలో మొహర్రం పండుగ సందర్భంగా మొదటి రోజు పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన పీర్ల ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు పీర్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పండుగ వాతావరణంతో పట్టణం సందడిగా మారింది. మత సామరస్యానికి ప్రతీకగా వివిధ వర్గాల ప్రజలు వేడుకల్లో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ, గురువారం సాయంత్రం పురవీధుల్లో పీర్ల ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారం విడిదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, రాత్రి అగ్నిగుండం కాల్చే కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే శనివారం సాయంత్రం పీర్లను ఏటికి (మక్కాకు ప్రతీకగా) తీసుకెళ్లే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మొహర్రం ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడించారు. పండుగ కార్యక్రమాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

## విద్యుత్ బిల్లులు ఆన్‌లైన్‌లో చెల్లించండి




తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః
విద్యుత్ బిల్లులు కచ్చిదారులు బిల్లులు చెల్లింపుకు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఆన్లైన్ ద్వారా బిల్లులు చెల్లించాలని అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ బావా జాన్ తెలిపారు. బుధవారం ఆయన విద్యుత్ శాఖ ఎఈ సురేంద్ర, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్ లతో కలసి మండల కేంద్రంలో నివాస గృహాలు,పలు దుకాణాలు, కార్యాలయాలు తిరిగి అధికారులు, ప్రజలకు విద్యుత్ బిల్లులు ఆన్లైన్‌తో పాటు స్కానర్స్, ఫోన్ పే,డిపార్ట్మెంట్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించాలని అవగాహన కల్పించారు. వారి వెంట ఈ ఆర్ బి లు భాస్కర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, డ్యూటీ ఆపరేటర్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## 6 ,7 ,8, తరగతుల నిర్వహణకు అనుమతులు



ఒంటిమిట్ట జూన్.24 ప్రభాతవార్త
మండలం గంగపేరూరు పంచాయతీ చిన్న కొత్తపల్లిలో ఉండే ప్రభుత్వ పాఠశాలకు 6,7, 8 తరగతులు నిర్వహించాల్సిందిగా క్షేత్రస్థాయి అనుమతులు లభించడం జరిగింది. ఎన్నో రోజుల నుంచి ఆ గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న శుభవార్త చెవిన పడడంతో సంతోషాలకు అవధులు లేకుండా పోయింది. అదనపు తరగతులు ప్రారంభం కావడంతో ఇద్దరు టీచర్లు రానున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పక్షంలో అదనంగా మరో ఇద్దరు విద్యా బోధకులు వచ్చే అవకాశం ఉంది. అదే ప్రభుత్వ పాఠశాలలోనే 6, 7 ,8 తరగతుల నిర్వహణ అనుమతి వచ్చేలా క్షేత్రస్థాయి అధికారులు కృషి చేశారని వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం గ్రామస్తులు ఎమ్మెల్సీ, ఉన్నతాధికారుల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు విశేషంగా పాల్గొన్నారు.

## విద్యుత్ బస్సులను ఆర్టీసీ పర్యవేక్షణలో నడపాలి

పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త:
విద్యుత్ బస్సులను ఆర్టీసీ పర్యవేక్షణలో నడపాలని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్లు సి.వి.రమణ, ఎస్.కె. బాషా అన్నారు. బుధవారం ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రెండో రోజు ఆర్టీసీ గ్యారేజ్ ఎదుట ఆర్టీసీ కార్మికులు ఎర్రబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. స్త్రీశక్తి పథకం మరింత విజయవంతం కావాలంటే అదనంగా 4 వేలు బస్సులు కొనుగోలు చేయాలని కోరారు. తద్వారా వివిధ కేటగిరిలో ఏర్పడే ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న డీఏ అరియర్స్, పీఆర్సీ వెంటనే చెల్లించాలని తెలిపారు. 12వ పీఆర్సీ కమీషన్‌ను నియమించాలని, ఐఆర్ను ప్రకటించాలని కోరారు. పాత పద్ధతిలో ఉద్యోగులకు వైద్యసదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్లు ఆదినారాయణ, హెచ్ఎం. బాబు, కె.ఆర్.జి. నాయుడు, ప్రతాప్, రమణ, ఎం.హెచ్.నాయుడు. వి.పి. నాయుడు, కె.వి. రమణ, జి.ఎస్. మన్యం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ని కలిసిన ఎంపీటీసీ

కలసపాడు జూన్ 24 ప్రభాతవార్త:
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలసపాడు మండలం లింగారెడ్డిపల్లె గ్రామ ఎంపీటీసీ సగిలి రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. బద్వేల్ నియోజక వర్గ ప్రాంతంలో పార్టీ నాయకులు కార్యకర్తల పరిస్థితులను గురించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో పార్టీ కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధంగా చేయాలని అధికార పార్టీ నేతలు పార్టీ కార్యకర్తలపై ఎలాంటి చర్యలకు పాల్పడితే కటిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని పార్టీ కార్యకర్త కు భవిష్యత్లో ఉన్నత స్థాయిలో ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

## జిల్లా నిర్మాణ కమిటీ సమాచార సేకరణ సారథిగా మురళీకి బాధ్యత

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త :



కడప జిల్లా స్థాయి నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో ప్రొద్దుటూరు జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీకి చోటు లభించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. పార్టీ సంస్థాగత బలపాటును మరింత విస్తరించేందుకు కడప జిల్లాలో చేపడుతున్న నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. తనకు అప్పగించిన బాధ్యతను పూర్తిగా న్యాయంగా నిర్వహిస్తానని మాదాసు మురళీ తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవిని కేటాయించిన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, నాయకుడు నాగబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో జిల్లా స్థాయిలో జనసేన పార్టీ నిర్మాణ కార్యక్రమాలు మరింత వేగవంతమవుతాయని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# పామాయిల్ పంటసాగు పై రైతులకు శిక్షణ

వీరపునాయునిపల్లి జూన్ 24 ప్రబాతవార్త :
మండలంలోని పాయసంపల్లి రైతు సేవ కేంద్రం నందు బుధవారంఉద్యాన శాఖ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పామాయిల్ సాగుపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేంపల్లి ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎకరాకి 50 మొక్కలు చొప్పున నాటుకోవాలని, రైతులకు ఉచితంగా మొక్కలు కంపెనీ వారు సరఫరా చేస్తారని, అలాగే మొక్కల నిర్వహణకు మరియు అంతర పంటలు సాగు చేసుకున్నందుకు 10500 రూపాయలు హెక్టార్కు నాలుగు సంవత్సరాలు పాటు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జాతీయ వెదురు మిషన్ కింద హెక్టారుకు 400 మొక్కలు చొప్పున వెదురు నాటుకున్నట్లయితే హెక్టార్కు మొదటి సంవత్సరం 36000 రెండో సంవత్సరం 24000 రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అగ్రోటెక్ డీజీఎం మురళి మాట్లాడుతూ సంవత్సరం పొడవు నా రెండు ఇంచుల నీరు బోరులో ఉన్నట్లయితే పామ్ ఆయిల్ పంటను నిరభ్యంతరంగా సాగు చేసుకోవచ్చని మొక్కలను 9 మీటర్ల దూరంలో నాటుకోవాలని, నాటిన నాలుగు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి రావడం ప్రారంభమవుతుందని, ఎకరానికి నాలుగు టన్నుల మేర దిగుబడి వస్తుందని వయసు పెరిగే కొద్దీ దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. అలాగే పామాయిల్ పంట సాగులో పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించడం జరిగినది ప్రస్తుతం పామాయిల్ ధర టన్నుకు 23 వేల రూపాయలు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నాగ సుదర్శన్ మరియు పాయసంపల్లె రైతులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ జరపాలి



బద్వేలు, జూన్ 24, ప్రభాతవార్త
నియోజకవర్గంలోని గోపవరం మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ బుధవారం డిమాండ్ చేశారు. అలాగే మాజీ తహసీల్దార్ హయాంలో జరిగిన భూ లావాదేవీలు, అక్రమ ఆన్‌లైన్లు, జారీ చేసిన జెన్యూన్ సర్టిఫికెట్లు, ఎండార్స్‌మెంట్‌లపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని కోరారు. గోపవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డీటీ సత్యమూర్తికి వినతిపత్రం అందజేశారు. హెచ్చరిక బోర్డులను తొలగించిన వారిపై చర్యలు తీసుకోకపోతే పేదలను సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య, నియోజకవర్గ నాయకులు కే. బాబు, విజయరావు, రామరాజు, గంట మహబూబ్ బాషా, జయరామరాజు, చంద్రపాల్, జైపాల్, పట్టణ నాయకులు రేనాటి శ్రీను, ఈశ్వర్, సలీం, నరసింహ, బాలకృష్ణ, రమణ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయమునకు

## రూ.3లక్షల 4వేలు ఆదాయం



రాజుపాళెం, జూన్ 24, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పగిడాల గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ భూములు 26 ఎకరాల 75 సెంట్లు ఒక్క సంవత్సరం కౌలు వేలంపాట బుధవారం ప్రొద్దుటూరులో నిర్వహించగా రూ.3లక్షల 4వేలు ఆదాయం వచ్చినది. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో వేలంపాట నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఈవో విశ్వనాథరెడ్డి, ఎస్ఐ రాఘవేంద్రా రెడ్డి, పోలీసులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఏ. సురేష్ రెడ్డి

సుండుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త :
సుండుపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఏ. సురేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో పొద్దుటూరు ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వహించిన ఆయన, తాజాగా బదిలీపై సుండుపల్లె సీఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పనిచేస్తానని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజల సహకారంతో సుండుపల్లె ప్రాంతంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## విత్తనాల నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన డిఎఫ్ఓ




సిద్దవటం, జూన్ 24 ప్రభాతవార్త
కడప చెన్నై జాతీయ రహదారి కడప ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రాజీవ్ స్మృతి వనంలో విత్తనాల నిల్వ కేంద్రాన్ని కడప డిఎఫ్ వినీత్ కుమార్ ప్రారంభించారు మండలంలోని జె ఎం జె కాలేజ్ సమీపాన ఉన్న రాజీవ్ స్మృతి వనంలో బుధవారం కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ అటవీ విత్తనాల నిల్వ కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండ ప్రాంతంలో ఉండే ఎర్రచందనం, కానుగ, నేరేడు, చింత,ఉసిరి, వెదురు, నార ఏపీ, అటవీ మొక్కల విత్తనాలను నిల్వ ఉంచేందుకు విత్తనాల కేంద్రాన్ని ప్రారంభించామని పర్యావరణ పరిరక్షణకు అణువుల పెంపకానికి విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయని వాతావరణం లో మార్పులు చెంది వర్షాలు పడే టప్పుడు మెత్తని భూమిలో విత్తనాలు చల్లితే మొక్కలుగా పెరిగి కొండ ప్రాంతం పచ్చదనంతో ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పచ్చదనాన్ని పెంచేందుకు విత్తన బంతు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అటవీ ప్రాంతాలు పచ్చదనంతో ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎఫ్ స్వామి వివేకానంద, కడప ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు,, సోషల్ ఫారెస్ట్ రేంజర్, ఓబులేసు, టియం, గంగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నసింగన పల్లెలో విషాద ఛాయలు

దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:
మండల పరిధిలోని చిన్నసింగన పల్లె గ్రామంలో రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి బుధవారం బొమ్ము జయ నరసింహ రెడ్డి(40) అనే వ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఏప్రిల్ 16వ తేదీన చిన్న సింగన పల్లె నుండి బొమ్ము నరసింహ రెడ్డి మరొకరు కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతూ ఉండగా మైదుకూరు సమీపాన ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొంది. కారు ఢీకొనడంతో జయ నరసింహారెడ్డికి తీవ్ర గాయాలు కాగా గత రెండు నెలలుగా కడప రిమ్స్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడు. దీంతో గ్రామంలో రెండు నెలలు వైద్యం అందిన దక్కకపోవడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మోటార్ సైకిల్ ను ఢీ కొన్న వ్యక్తి కడపకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.

## ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు



సిద్దవటం జూన్ 24 ప్రభాతవార్త
విద్యార్థులకు పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి అరుణ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటంలోని తన కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన నిబంధన మేరకే ఫీజులు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు ప్రభుత్వ , పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లోపం ఉంటే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు ప్రతి విద్యార్థి పాఠశాలలో క్రమశిక్షణతో ఉండాలని మండల విద్యాశాఖ అధికారి అరుణ తెలిపారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానం

రామాపురం జూన్ 24 ప్రభాతవార్త:
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి లో మొదటి.రెండవ.ర్యాంక్ ఫలితాలు సాధించినీలకంతరావుపేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనిజ రెడ్డి. ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో స్టేట్ మొదటి.రెండవ. ర్యాంకు సాధించిన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమము జరిగినది.ఈ స్కూల్ కాంప్లెక్స్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీలకంతరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ప్రధానోపాధ్యాయురాలు వనజా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు మోమెంటోలు, మెడల్స్, బ్యాగులు మరియు నగదు బహుమతులు అందచేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయు, ఓబుల్ రెడ్డి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రము లోని ఉర్దూ పాఠశాలల్లో రాష్ట్ర స్థాయి మొదటి రెండవ ర్యాంకు సాధించడము గొప్ప విషయమని తెలియజేశారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులకు తెలియజేశారు , విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె సూచించారు. మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి. తమ తరఫు నుంచి విద్యార్థినులకు బ్యాగులు అందచేశారు.సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థి విద్యార్థినులకు మరియు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో జరిగే ప్రభుత్వం పథకాలు ఎస్ఆర్‌కెవిఎం కిట్లు గురించి గుర్తుచేస్తూ అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలలోనే చేయించాలని కోరారు. ఈ సన్మాన సభలో ఉపాధ్యాయులు జాఫర్, సునీర్. మజహర్ మహబూబ్‌బాష., గౌస్పీర్ ,మధుర వాణి, PET వాణి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా కొండపల్లి దేవి

బద్వేల్ అర్బన్ జూన్ 24 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగంలో సరికొత్త ఉత్తేజం నెలకొంది. బద్వేల్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య నాయకురాలు కొండపల్లి దేవి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ప్రతిష్ఠాత్మకంగా నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజని అధికారిక నియామక పత్రాన్ని అందజేసి, రాష్ట్ర కమిటీ తరపున ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వైస్ ప్రెసిడెంట్ కొండపల్లి దేవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఇంతటి బాధ్యతాయుతమైన పదవిని కేటాయించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజనికి మరియు పెద్దలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.

## ద్విచక్ర వాహనాలు డీ యువకుడి మృతి

పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :



నియోజక వర్గ పరిధి లోని వేముల మండలం యూసీఐఎల్ సమీపంలో ఉన్న ఎమ్.తుమ్మలపల్లి గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వస్తున్న సమయంలో అదుపుతప్పి జారి పడటంతో ఓ యువకుడు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు తొండూరు మండలం సైదాపురం గ్రామానికి చెందిన వంశీధర్‌రెడ్డి (26) ఎస్ఎంఎస్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం పని ముగించుకుని తన సహచరులు వేణుమాధవ్ తదితరులతో కలిసి బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. అదే సమయంలో ఎదురుగా మరో ద్విచక్ర వాహనం రావడంతో ప్రమాదాన్ని నివారించేందుకు రెండు వాహనాల రైడర్లు ఒక్కసారిగా బ్రేకులు వేయడంతో బైకులు అదుపుతప్పి రోడ్డుపై జారిపడ్డాయి. ఈ ప్రమాదంలో వంశీధర్‌రెడ్డి తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వేణుమాధవ్‌తో పాటు మరో బైక్‌పై ప్రయాణిస్తున్న రమేష్, వంశీలకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మెరుగైన చికిత్స కోసం కడప ప్రాంత ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మృతితో సైదాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## జనసేన పార్టీ కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ మెంబర్‌గా పోతిరెడ్డి చలపతి

వేంపల్లి: జూన్ 24 ప్రభాతవార్త



కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలం ఇడుపులపాయ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి ఇటీవల జరిగిన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన సభ్యత్వం లో నియోజకవర్గంలోనే అత్యధికంగా చేసిన మొదటి వ్యక్తిగా పార్టీ అధిష్టానం నిర్ణయించి పోతిరెడ్డి చలపతికి జిల్లాలో తగిన స్థానం కల్పించాలని ఉద్దేశించి కడప జిల్లా పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ మెంబర్ గా నిర్ణయించడం జరిగింది. పార్టీ లో చేరిన అనతి కాలంలోనే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటు పార్టీ బలోపేతంకు కృషి చేస్తున్న చలపతికి జిల్లాలో సముచిత స్థానం కల్పించినందు వలన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## 23వ వార్షికోత్సవ వేడుకలు

సిద్ధవటం, జూన్ 24 ప్రభాతవార్త
మండలం మాధవరం1 పార్వతిపురం గ్రామంలోని శ్రీ శీతల గంగమ్మ తల్లి 23వ వార్షికోత్సవ వేడుకలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించనున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించడంతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉదయం వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి 108 బిందెలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ, అర్చనలు, మహా మంగళహారతి కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాద కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు.రాత్రి అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి మహిమలను కీర్తించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ వేడుకలకు మాధవరం1 పార్వతిపురంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు.వేడుకలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా కమిటీ సభ్యులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శీతల గంగమ్మ తల్లి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందాలని ఆలయ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



పులివెందుల,జూన్ 24 , ప్రభాతవార్త :
పులివెందుల పట్టణంలో బసిరెడ్డి పల్లె గ్రామానికి వెళ్లే సమీపంలో వెలసిన శ్రీకృష్ణ ఆలయ నిర్మాణ పనులకు పెద్దకుడాల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పెద్దమల్లు మురళినాథ రెడ్డి తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళాన్ని అందించారు. ఆలయ నిర్మాణ పనుల కోసం ఈ విరాళాన్ని ఆలయ చైర్మన్ ఆర్.వి. రమణకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ భక్తుల సహకారం, దాతల ప్రోత్సాహంతో ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. విరాళం అందించిన పెద్దమల్లు మురళినాథ రెడ్డిని ఆలయ చైర్మన్ ఆర్.వి. రమణ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోండి.

తంబళ్లపల్లె జూన్ 24 ప్రభాతవార్త ః
మండలం లోని మహిళా సంఘాలు ఇండియన్ బ్యాంక్ ద్వారా రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మంజూర్ ఇలాహి సూచించారు. గురువారం ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు రుణాల డాక్యుమెంటేషన్ కార్యక్రమం ముమ్మరంగా జరిగింది. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాలు వినూత్న జీవనోపాదులతో ఆర్థిక అభివృద్ధికి అడుగులు వేయాలని సూచించారు. మహిళలు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువులు, కషాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ డాక్యుమెంటేషన్ కార్యక్రమంలో సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ, వివో సభ్యులు పాల్గొన్నారు.



## ఉర్దూ మధ్యమం పాఠ్యపుస్తకాల పంపిణీ జరగలేదు



వేంపల్లి:జూన్ 24 ప్రభాతవార్త
పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉన్నాయి, పాఠశాలలు పునః ప్రారంభమైన రోజే విద్యార్థులకు అందజేయబడతాయని రాష్ట్ర విద్యాశాఖ మరియు విద్యాశాఖ మంత్రి తెలియజేసి ఉంటిరి. అయితే ఇంగ్లీష్ మాధ్యమం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినారు కానీ, పాఠశాలలు పునః ప్రారంభమై 10 రోజులు కావస్తున్న ఉర్దూ మీడియం కు సంబంధించి 6వ, 7వ మరియు 8వ తరగతుల ఒక్క ఒక్క పాఠ్య పుస్తకం కూడా పంపిణీ చేయలేదు మరియు ప్రాథమిక స్థాయి ఉర్దూ మాధ్యమం పుస్తకాలు కూడా కొన్ని ఇంకా సరఫరా చేయలేదని "ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా)" రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎస్. అబ్దుల్ రజాక్ మరియు జిల్లా అధ్యక్షులు ఎస్.నజీర్ బాష, జిల్లా కార్యదర్శి ఎస్. అబ్బాస్ అలీ తెలియజేసినారు. పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉన్నప్పుడు, ఈ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడానికి కారణమేమి? ఇకనైనా రాష్ట్ర విద్యాశాఖ వెంటనే ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు పిల్లలకు చేరవేయాలని ఐటా డిమాండ్ చేస్తున్నది.

## సెక్రెటరీగా నాగేశ్వరరావు, కోశాధికారిగా పబ్బతి చంద్రశేఖర్

బద్వేల్ అర్బన్, జూన్ 24 (ప్రభాతవార్త):





జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) సెక్రెటరీగా సి.వి. నాగేశ్వరరావు, కోశాధికారిగా పబ్బతి చంద్రశేఖర్ నియమితులయ్యారు. పట్టణంలోని సిద్ధవటం రోడ్డు లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కే.వి. సుబ్బారావు చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా కమిటీ నియామక పత్రాలు అందుకున్న సి.వి. నాగేశ్వరరావు, పబ్బతి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి

పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:
రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, ఫైనాన్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ఆనగాని సత్యప్రసాద్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. మంత్రి ఆనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ సిద్ధరామిరెడ్డి కుటుంబం విద్యాదానం చేసి సమాజానికి స్ఫూర్తిగా నిలిచింది. కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సొంత గడ్డపై రూ.3 కోట్లు ఖర్చుపెట్టి కళాశాల కట్టించడం మామూలు విషయం కాదు. ఇది సిద్ధరామి రెడ్డి కుటుంబ సేవా నిరతికి నా సెల్యూట్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సర్ కార్యక్రమంలో టిడిపి క్యాడర్ చురుగ్గా పాల్గొనాలి

### టిడిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్‌బాబు, ఎమ్మెల్యేలు

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :
సర్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ చురుగ్గా పాల్గొనాలని రాజంపేట పార్లమెంటరీ టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్‌బాబు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలు పిలుపునిచ్చారు. బుధవారం మదనపల్లె పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నిర్వహించిన నెలవారి క్యాడర్ సమావేశం, సర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం అభివృద్ధి రంగాల్లో వేగంగా సాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా పార్టీశ్రేణులు కృషి చేయాలన్నారు. రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, గ్రామస్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలన్నారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్దేశించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామక్రిష్ణ, నాయకులు ఎస్.ఎం.రఫి, నాదేండ్ల అరుణ్‌తేజ, శ్రీనివాసులు, సీతప్ప, పులి మహాలక్ష్మి, రాధాలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు

## వ్యాపార లావాదేవీల్లో
## పారదర్శకత కోసమే ఈపర్మిట్ విధానం

### ఏఎంసీ చైర్మన్ సుప్రజ, సెక్రటరీ మురళి



బద్వేల్ అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:
బద్వేలు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) కార్యాలయంలో బుధవారం ఈపర్మిట్ విధానంపై వ్యాపారులకు, రైస్ మిల్లర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ (అధ్యక్షులు) ఎన్. సుప్రజ, కార్యదర్శి ఎం. మురళిల ఆధ్వర్యంలో ఉదయం 11:00 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాస్టర్ ట్రైనీ జి. ఎస్పాల్ పాల్గొని ఈపర్మిట్ విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ ద్వారా ఈపర్మిట్లను ఎలా జనరేట్ చేయాలి, సాంకేతిక ఇబ్బందులను ఎలా అధిగమించాలి అనే అంశాలను ఆయన డిజిటల్ పద్ధతిలో క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎన్. సుప్రజ మరియు కార్యదర్శి ఎం. మురళి మాట్లాడుతూ వ్యాపార లావాదేవీల్లో పారదర్శకతను పెంచేందుకు మరియు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈపర్మిట్ విధానం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ట్రేడర్లు, రైస్ మిల్లర్లు ఈ నూతన సాంకేతికతపై పూర్తి అవగాహన పెంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈపర్మిట్ విధానాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బందితో పాటు స్థానిక రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, వివిధ సంస్థల అకౌంటెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## విద్యార్థుల కోసం
## ఆధార్ సెంటర్ పాఠశాలల్లోనే ఏర్పాటు



నిమ్మనపల్లి జూన్ 24 ప్రభాతవార్త
నిమ్మనపల్లి మండలంలో పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం ఆధార్ సెంటర్ ను ఆయా పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క ఆధార్ అప్డేషన్ కొరకు విద్యార్థులకు అందుబాటులో ప్రభుత్వం ఆధార్ కేంద్రాలను పాఠశాల వద్దనే నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం, నిమ్మనపల్లి నందు ఆ విద్యార్థుల ఆధార్ అప్డేషన్ చేయించడం జరిగినది.

# బద్వేల్‌లో ఘనంగా లోక్ కళ్యాణ్ మేళా - పీఎం స్వానిధి 2.0

బద్వేలు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త:
బద్వేల్ పట్టణంలో పీఎం స్వానిధి 2.0 పథకం కింద లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ మేనేజర్ హరినాథ్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి విక్రయదారులు, చిరు వ్యాపారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పీఎం స్వానిధి 2.0 పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాపారుల సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు వ్యవస్థాపకత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ నైపుణ్యాలు, మార్కెటింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ భాగస్వామ్యంతో వీధి ఆహార విక్రేతలకు పరిశుభ్రత, ఆహార భద్రతపై శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే స్వానిధి సే సమృద్ధి కార్యక్రమం ద్వారా వీధి వ్యాపారులు, వారి కుటుంబాల సమగ్ర సంక్షేమానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పీఎం స్వానిధి 2.0 కింద మొదటి విడతలో రూ.15 వేల, రెండో విడతలో రూ.25 వేల, మూడో విడతలో రూ.50 వేల వరకు రుణాలు అందజేస్తామని తెలిపారు. అదనంగా చిరు వ్యాపారులకు డిజిటల్ చెల్లింపుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ వెండింగ్ కమిటీ సభ్యులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సీఎంఎంలు, సీఓలు, ఆర్పీలు, మహిళలు, వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## మోపూరు భైరవేశ్వర స్వామి ఆలయ
## హుండీ ఆదాయం రూ.5.12 లక్షలు

### భక్తుల విరాళాల లెక్కింపు పారదర్శకంగా నిర్వహణ


హుండీ ఆదాయం లెక్కింపు చేస్తున్న కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు

పులివెందుల జూన్ 24 ప్రభాతవార్త :
నియోజవర్గ పరిధిలోని వేముల మండలం నల్లచెరువుపల్లి, కొండ్రెడ్డిపల్లి, నారేపల్లి గ్రామాల సమీపంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన మోపూరు భైరవేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల హుండీ విరాళాల లెక్కింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆలయ చైర్మన్ రమణారెడ్డి, ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఈఓ రమణ, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకలను పారదర్శకంగా లెక్కించగా మొత్తం రూ.5,12,317 (ఐదు లక్షల పన్నెండు వేల మూడు వందల పదిహేడు రూపాయలు) ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులు అందిస్తున్న సహకారం వల్ల ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, నిత్య పూజా కార్యక్రమాలు సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. స్వామివారిపై భక్తుల నమ్మకం, ఆదరణతో ఆలయానికి భక్తుల రాకతో పాటు ఆదాయం కూడా పెరుగుతోందన్నారు. భక్తులు భవిష్యత్తులో కూడా ఇదే విధంగా భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. హుండీ లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరగగా ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే సర్ లక్ష్యం



రామాపురం జూన్ 24 ప్రభాతవార్త:
సర్ కార్యక్రమంపై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఇంటింటి సర్వే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ముఖ్య ఉద్దేశమని రామపురం టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గాలివీటి సురేందర్ రెడ్డి వినోద్ కుమార్ రెడ్డిలు అన్నారు. ముఖ్య ఉద్దేశమని కార్పొరేషన్ డైరెక్టర్ మాన రాజశేఖర్. మండలంలోని చిట్లూరు పంచాయతీ ముసల్ రెడ్డి గారి పల్లి 46వ బూతులో ఎస్ ఆర్ ప్రోగ్రాంలో కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బూత్ స్థాయి అధికారులు బిఎల్ఓ మరియు ఏజెంట్లు బిఎల్ఏ సమక్షంలో ఓటర్లు ముమ్మర సవరణ కొత్త ఓటర్ నమోదు ఫార్మా ప్రక్రియను వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన లేదా శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం చేయాలన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు బీఎల్వో తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సర్వే ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఓటరికి ఒకే ఫోటోతో కూడిన రెండు దరఖాస్తు పత్రాలను అందజేస్తున్నామని, వాటిలో తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసి తిరిగి అందజేయాలని బీఎల్వో సూచించారు. ఎన్నికల జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం ద్వారా ఓటరు జాబితాను మరింత విశ్వసనీయంగా రూపొందించేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించేలా ఎన్నికల సంఘం చేపట్టిన సర్ సర్వేకు ప్రజలు పూర్తి సహకారం అందించాలన్నారు. సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించడం ద్వారా ఎన్నికల జాబితా పారదర్శకంగా, కచ్చితంగా తయారవుతుందన్నారు. ప్రజల సహకారంతోనే ఈ ప్రక్రియ విజయవంతం అవుతుందని తెలిపారు. సర్వే సందర్భంగా గ్రామ ప్రజలు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల జాబితా నాణ్యతను మెరుగుపరచే ఈ కార్యక్రమానికి ప్రజలు చుర్గ స్పందించాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



సుండుపల్లి, జూన్ 24, ప్రభాతవార్త:
మండల పరిధిలో జరుగుతున్నటువంటి ఎస్ఐఆర్ సర్వేను రాజంపేట సభ కలెక్టర్ భావన 24వ తేదీ బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా శివాజీ నగర్‌లో సర్వే చేస్తున్నటువంటి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలు ఎస్ఐఆర్ సర్వే ఎలా జరుగుతుందో మండల్ తాసిల్దార్ వేణుగోపాల్ అని అడిగి తెలుసుకున్నారు అలాగే సర్వే చేస్తున్నటువంటి వారిని ఉద్దేశించి త్వరగా ఎస్ఐఆర్ సర్వే పూర్తి చేయాలని వారికి ఆదేశించారు. అలాగే జీకే రాచ పల్లెలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి పెట్రోల్ బంకును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏంపిపి రాజమ్మ, డిప్యూటీ తహసీల్దార్ వినీత్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జోతిర్మయి, మండల్ సర్వేయర్ సులోచన, వీఆర్ఓ నరసింహులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల పరిశీలన


ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

బద్వేలు, జూన్ 24, ప్రభాతవార్త :
ఈమధ్య కాలంలో గోపవరం మండలం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. పత్రికలలో వరుస కథనాలు రావడం, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బుధవారం ఆర్డీవో పరిశీలనకు వెళ్లారు. ప్రభుత్వ భూములు ఎవరే కానీ ఆక్రమించకూడదని తెలిసినా కూడా ఆక్రమి ఉంచిన వారు దర్జాగా తిరుగుండడంతో ఆ ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. గోపవరంలో జరుగుతున్న కబ్జాల వెనుక కొందరు హస్తం ఉన్నట్లు సమాచారం. ఆర్డీవో పరిశీలన ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ స్తలాలను ఏవిధంగా కాపాడతారో, ఎలాంటి చర్యలు ఆర్డీవో తీస కుంటారోనని ప్రజలు అంటున్నారు.

## ఎన్యూమరేషన్ పత్రాలు పంపిణీ పరిశీలన

పీలేరు జూన్ 24 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని కలికిరిలో ఓటర్ల జాబితా సవరణ SIR కార్యక్రమంలో భాగంగా కలికిరి గ్రామం నందు బూత్ లలో BLO లు, BLAల సమక్షంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి డబల్ ఎంట్రీ, డెత్ కార్డులు, ఎల గుర్తించాలి, ప్రతి బూత్‌ను పరిశీలిస్తున్న కలికిరి మండలం వైస్ ప్రెసిడెంట్ వేంపల్లి బావాజీ, కలికిరి మండలం మైనారిటీ అధ్యక్షులు వేంపల్లి ఖాదర్ బాషా, మైనార్టీ నాయకులు సయ్యద్ భాష వార్డులలో పాల్గొని SIR అప్లికేషన్ ఫిలప్ చేయడంలో సహాయం చేయడం జరిగింది.

## పల్స్ పోలియోని విజయవంతం చేయండి



దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:
ఈనెల 28వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనే సూపర్వైజర్లకు, అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం పూర్తి చేశామన్నారు. మండలంలో 3600 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారని వీరందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అదే రోజు బస్టాండ్లలోనూ, మరి కొన్ని చోట్ల పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నామని, 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని వారి తల్లిదండ్రులను కోరారు.

## ఎంఈవోగా బాబునాయక్

పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త:
పీలేరు మండల విద్యాశాఖాధికారిగా బి. బాబునాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎంఈవోగా, మదనపల్లె డీవైఈవోగా పని చేస్తున్న లోకేశ్వరెడ్డి పదవీవిరమణ చెందారు. ఆయన స్థానంలో మదనపల్లె ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తూ పదోన్నతిపై పీలేరు ఎంఈవో1గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# విద్యాహక్కు చట్ట సవరణకు కృషి చేయాలి

### ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డికి ఫ్యాప్టో కడప జిల్లా శాఖ వినతి

పులివెందుల, జూన్ 24, ప్రభాతవార్త :
విద్యాహక్కు చట్ట సవరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేయాలని ఫ్యాప్టో కడప జిల్లా శాఖ నాయకులు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని కోరారు. బుధవారం పులివెందులలోని ఎమ్మెల్సీ స్వగృహంలో ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ సంగమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భాగస్వామ్య సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టానికి అవసరమైన సవరణలు తీసుకువచ్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసేలా కృషి చేయాలని కోరారు. లక్షలాది మంది ఉపాధ్యాయు లలో నెలకొన్న ఆందోళనలను తగ్గించేలా చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన గడువు ముగిసే లోపు ఇన్‌సర్వీస్ ఉపాధ్యా యులకు సరళతర విధానంలో ఆఫ్‌లైన్ పద్ధతిలో ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహిం చేలా ప్రభుత్వాన్ని ఒప్పించా లని కోరారు. టెట్‌లో అందరికీ సమానంగా 40 శాతం ఉత్తీర్ణత మార్కులు ఉండాల ని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టులకు అనుగుణంగా సిలబస్ రూపొందించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు ప్రక్రియలో విద్యార్థుల నమోదు గడువు తేదీని జూన్ 20 నుంచి జూన్ 30 వరకు పొడిగించాలని, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు కింద అందించే పుస్తకాలు, యూనిఫాం, బెల్టు, బ్యాగు, బూట్లకు సంబంధించి ఒకేసారి అథెంటికేషన్ ప్రక్రియ చేపట్టేలా విద్యాశాఖ అధికారులకు సూచించాలని కోరారు. బోధనా ప్రక్రియకు ఉపాధ్యాయులు పూర్తిగా పరిమితం అయ్యేలా బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో ఎస్‌టీయూ నాయకులు దాదాపీర్, అంగడి నాగేంద్ర, ఏవీ సుధాకర్ రెడ్డి, శివారెడ్డి, ప్రతాప్ రెడ్డి, మునిబాబు, శంకర్ నాయక్, అలీబాబా, సోమసుబ్బిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, గౌతమ్, సూర్యనారాయణ రెడ్డి, సురేష్ ఆచారి, నాగరాజు, హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రామకృష్ణయ్య, యూటీఎఫ్ నుంచి రామాంజనేయులు, పీఈటీ అసోసియేషన్ నుంచి శ్రీకాంత్, ఏపీటీఎఫ్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి, వైకాపాలు
## రాయలసీమకు పట్టిన రాహుకేతువులు

వేంపల్లి:జూన్ 24 ప్రభాతవార్త



టిడిపి, వైకాపాలు రాయలసీమకు దాపురించిన రాహుకేతువులని, అటు చంద్రబాబు,ఇటు జగన్ ఇద్దరు కూడా రాయలసీమకు తీరని ద్రోహం చేశారని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమను తాను ఏదో ఉద్ధరించినట్లు చంద్రబాబు నాయుడు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. అటు చంద్రబాబు, ఇటు జగన్ ఇద్దరూ రాయలసీమ వాసులైనప్పటికీ వీరిద్దరి పాలనలో రాయలసీమకు నవ మోసాలు జరిగాయని తులసి రెడ్డి అన్నారు. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారము రాష్ట్ర రాజధాని, హైకోర్టు ఈ రెండింటిలో ఒకదానిని రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలి. కానీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా, జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలోనే ఆ రెండు కూడా కోస్తా ప్రాంతానికి పోయాయి. ఒకటి కూడా రాయలసీమకు రాలేదు. ఈ విధంగా ఆదిలోనే వీరిద్దరి పాలనలో రాయలసీమకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్పలు చెప్పుకోవడం మా మానుకొని రాయలసీమకు సంబంధించి పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్య వృత్తి శాశ్వత రద్దు, జైలుశిక్ష

కడప, జూన్ 24 ప్రభాతవార్త:
లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడితే.. స్కానింగ్ సెంటర్లు, డాక్టర్ల వైద్య వృత్తి శాశ్వత రద్దుతో పాటు జైలుశిక్ష తప్పవని.. డీఎల్ ఎంఎంఏఏ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. డీఎల్ ఎంఎంఏఏ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన పిసి పీఎన్డిటీ (గర్భస్థ శిశు లింగ నిర్ధారణ, మాతా శిశు మరణాల నిర్మూలన) పై.. సంబంధిత అధికారులతో డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసరీ కమిటీ సమావేశం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు.. పోక్సో జిల్లా జడ్జి ఎం.ఏ. సోమశేఖర్, పిసి పిఎన్డిటీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆడబిడ్డను రక్షించుకోవాలంటే ఎక్కడా కూడా లింగనిర్ధారణ పరీక్షలు జరగకుండా చేయాలన్నారు. గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు. గర్భస్థ శిశు మరణాలను అరికట్టడం ద్వారా.. లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించడంతో పాటు సమాజంలో స్త్రీ నిష్పత్తి పెంపుదల సాధ్యమవుతుందన్నారు. భ్రూణ హత్యల నివారణ కోసం.. పోలీసు శాఖ వారి సహకారం కూడా తీసుకోవాలన్నారు. కర పత్రాలు, గోడపత్రాల ద్వారా భ్రూణ హత్యలపై... వైద్య ఆరోగ్య శాఖ మరియు ఐసిడిఎస్, విద్యా శాఖలు సంయుక్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే మాతా శిశు మరణాలు అంశంపై కూడా ఆయన పలు సూచనలు జారీ చేశారు. అంతే కాకుండా... బాల్య వివాహాలు, మహిళా వివక్షత వంటి అంశాలపై.. కిశోరీ బాలబాలికలకు కళజాత బృందాల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రత్యేకించి దళిత, ముస్లిం మైనారిటీ వర్గాలు ఉన్న ప్రాంతాల్లో.. ఈ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఆడపిల్లను పిండ దశలోనే చంపేస్తున్నారని, అందుకే సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలన్నారు. ఎక్కడైనా, ఎవరైనా.. లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే లింగ భేదం వెల్లడిస్తే వైద్య ధ్రువీకరణ పత్రం శాశ్వతంగా రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు కీలక అంశాలను సమీక్షించారు. జిల్లాలో పీసీ పీఎన్‌డీటీ చట్టం కింద నమోదైన కేంద్రాల స్థితిగతులు, కొత్త నమోదులు, పునరుద్దరణలు, మార్పులు, మూసివేసిన కేంద్రాల వివరాలను పరిశీలించారు. అలాగే తనిఖీల నిర్వహణ, సంబంధిత దరఖాస్తుల పరిష్కారం, ప్రత్యేక తనిఖీ కార్యక్రమాల అమలుపై అధికారులతో చర్చించారు. సహాయక ప్రజనన సాంకేతికత (ఏఆర్‌టీ) చట్టం కింద నమోదైన కేంద్రాల పనితీరు, నిర్వహణ విధానాలను సమీక్షించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏప్రిల్-2025 నుంచి మార్చి-2026 వరకు నమోదైన తక్కువ లింగ నిష్పత్తి వివరాలను పరిశీలించి, బాలికల జననాల ప్రోత్సాహానికి అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పీసీ !! పీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన రాష్ట్ర ఉచిత హెల్ప్ లైన్ సేవల వినియోగం, ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. కమిటీ సభ్యులకు సమావేశ సమాచార ప్రసారం, చట్ట అమలులో వారి భాగస్వామ్యం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ అంశాలపై దిశానిర్దేశం చేశారు. అలాగే జిల్లాలో చట్ట అమలు, అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక తనిఖీలు, కార్యాలయ నిర్వహణ, నమోదులు మరియు పునరుద్ధరణ రుసుముల నిర్వహణకు సంబంధించిన వ్యయాల కోసం మంజూరైన నిధుల వినియోగాన్ని సమీక్షించారు. జిల్లాలో పీసీ పీఎన్‌డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు, ఆడ శిశు సంరక్షణ, లింగ సమానత్వంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి.. జిల్లా కలెక్టర్.. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగకుండా ఆపాలని, అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించే హెల్ప్ లైన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసి పీఎన్డిటీ సభ్యులు ఐసిడిఎస్ పీడి రమాదేవి, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. రవిబాబు, పోలీసు అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

